# క్యాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

MISEREOR
IHR HILFSWERK







# అంటు వ్యాధులు


# అంటు వ్యాధులు

రక్తం మరియు శరీర స్రావాలు, గాలి ద్వార వ్యాపించే సూక్ష్మ క్రిములను శ్వాస ద్వార పీల్చుకోవడం వలన మరియు జంతువులు, కీటకాల మూలంగా ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి సోకే వ్యాధులనే అంటు వ్యాధులు అంటారు. ప్రధానంగా అంటు వ్యాధులు, రక్తం మరియు శరీర స్రావాలలో నివసించే వైరస్‌లు మరియు బాక్టీరియాల ధ్వారా ఇతరులకు సోకుతాయి. ఉదాహారణకి, హైపటైటిస్, (పచ్చ కామెర్లు) మరియు హెచ్.ఐ.వి లాంటి వ్యాధులు రక్తం మరియు శరీర స్రావాల వల్లనే ఇతరులకు సోకుతాయి. మరో వైపు క్షయ వ్యాధి గాలి ద్వార వ్యాపించే వ్యాధి. క్షయ వ్యాధితో భాధపడుతున్న వ్యక్తి తన నోటిని మరియు ముక్కును సరిగా కవర్ చేసుకోకుండా దగ్గినా, తుమ్మినా లేక చీదినా క్షయ క్రిములు గాలి ద్వార ఇతరులకు వ్యాపిస్తాయి. మలేరియా మరియు ఫైలేరియా లాంటి వ్యాధుల దోమలు ద్వారా ఆ వ్యాధుల మూలంగా భాదపడుతున్న రోగి నుండి ఆరోగ్యవంతుడు అయిన వ్యక్తికి సోకుతాయి.

ఎపుడైతే వ్యాది కారక ఏజెంట్, దానికి అనుకూలంగా ఉన్న వాతావరణంలో ఆరోగ్యవంతుడైన వ్యక్తి దగ్గరికి వస్తుందో అపుడు మాత్రమే అంటు వ్యాధులు సంభవిస్తాయి. అంటు వ్యాధుల నివారణ మరియు నియంత్రణ అనేవి పైన పేర్కొన్న మూడు అంశాలపైనే ఆధారపడి ఉంటాయి. అంటు వ్యాధులు రెండు విధాలుగా అనగా వ్యక్తులు మరియు సమాజాన్ని ప్రభావితం చేస్తాయి. కాబట్టి వీటి నివారణ  మరియు నియంత్రణ చర్యలలో వ్యక్తులను మరియు సమాజాన్ని కూడా భాగస్వాములను చేయాలి. అంటు వ్యాధులతో భాధపడుతున్న వ్యక్తిలకి అంటీ-బయాటిక్స్‌తో చికిత్స చేస్తే ఆ వ్యక్తిలోని వ్యాధికారక ఏజెంట్‌ను పూర్తిగా చంపివేసి ఆ వ్యక్తిని వ్యాధి రహితంగా చేస్తుంది. అందుకని చికిత్స కూడా నివారణే

ఈ ఫ్లిప్ బుక్ మీకు **HIV/AIDS**, క్షయ, కుష్టు, మలేరియా మరియు ఫైలేరియాసిస్ మొ॥లగు వ్యాధులు రావడానికి గల కారణాలు, ఆయా జబ్బుల లక్షణాలు, వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స లాంటి విషయాలను తెలుసుకోవడంలో దోహదపడుతుంది. ఈ ఫ్లిప్ బుక్ మీకు మరియు మీ కుటుంబానికి ముందస్తు వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స తీసుకోవడం ద్వారా అంటు  వ్యాధుల బారి నుండి రక్షించుకోవడానికి దోహదపడుతుందని మా విశ్వాసం.

# కుష్టు వ్యాధి











పాసీ బాసిల్లరీ



మల్టీ బాసిల్లరీ

# కుష్టు వ్యాధి అంటే ఏమిటి?

[ కుష్టు వ్యాధి మానావాళికి సంక్రమించే పురాతనవ్యాధులలో ఒకటి.

[ ఇది వంశపారపర్యంగా వచ్చే వ్యాధి కాదు.

[ ఇది సూక్ష్మక్రిమి ద్వారా వ్యాపించే ఒక సాధారణ వ్యాధి.

[ ఇది ప్రధానంగా మానవ శరీరంలో చర్మానికి, నరాలకు నరాలకు సోకుతుంది.

[ తెల్లగా, ఎర్రగా మరియు రాగిరంగులో ఉన్న స్పర్శలేని మచ్చలు శరీరంపై ఉన్నా, అలాగే కాళ్ళు, చేతులు స్పర్శను కోల్పోయినట్టు అనిపించిన అవి కుష్టువ్యాధి ప్రాధమిక లక్షణాలు కావచ్చు.

[ దీనిని చికిత్స ద్వారా పూర్తిగా నయంచేయవచ్చు.

[ దీనిని తొలిదశలోనే గుర్తించి మందులు వాడితే, అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు.

[ చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేస్తే రోగులలో అంగవైకల్యానికి దారితీస్తుంది.

**కుష్టువ్యాధి పాసీబాసిల్లరీ మరియు మల్టీ బాసీల్లరీ అని రెండు రకాలుగా ఉంటుంది.**

| గుర్తులు | పాసీ బాసిల్లరీ యొక్క లక్షణాలు | మల్టీ బాసిల్లరీ యొక్క లక్షణాలు |
|---|---|---|
| మచ్చలు | ఈ రకమైన కుష్టువ్యాధిలో శరీరంపై 1 నుండి 5 మచ్చలు కనబడవచ్చు. అవి స్పర్శ కొల్పోయి స్పష్టంగా కనిపిస్తాయి. ఈ రకమైన వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాపించదు / సోకదు. | ఇందులో 6 కంటే ఎక్కువ మచ్చలు కనిసిస్తాయి. చర్మం నిగారింపు తేలి నూనె రాసుకున్నట్లు మెరుస్తూ ఉంటుంది. |
| నరాలు | ఒక పెద్ద నరానికి సోకవచ్చు లేదా సోకకపోవచ్చు. సోకిన ప్రాంతంలోని చర్మం మొద్దు బారినట్లుగా ఉంటుంది. అది క్రింద ఉన్న నరాలు దెబ్బతినడం వలన జరుగుతుంది. | ఇది ఒక పెద్ద నరానికి సోకవచ్చు |
| అరచేతులు, పాదాలు మరియు వ్రేళ్ళలో మొద్దు బారినట్లు ఉండడం | | కొన్నిసుర్లు మచ్చలు లేక పోయినా కాళ్ళ చేతులు మొద్దు బారటం, స్పర్శ కోల్పోవటం ఉంటుంది. |
| స్మియర్ (రక్త) పరీక్ష | రక్త పరీక్షలో బాక్టీరియా అన్నిచోట్ల లేనట్టే కనబడుతుంది. (నెగిటివ్) | రక్త పరీక్షలో బాక్టీరియా ఉన్నట్లు బయటపడుతుంది. (పాజిటివ్) |

# కుష్ఠు వ్యాధి - నిర్ధారణ పరీక్ష



కుష్ఠు వ్యాధిగా భావిస్తున్న మచ్చను బాల్‌పాయింట్ పెన్ను యొక్క కొనతో తాకాలి.

# కుష్ఠువ్యాధి నిర్ధారణ పరీక్ష

## కుష్ఠువ్యాధిని ఎలా నిర్ధారణ చేయవచ్చు?

స్పర్శ పరీక్ష ద్వారా కుష్ఠువ్యాధిని నిర్ధారించవచ్చు. ఈ పరీక్ష చాలా సులభం

మొదటి దశ : ఒక బాల్ పాయింట్ పెన్ను చివరగా ఉన్న కొన/నిబ్ తో చర్మంపై ఉన్న మచ్చ నివారించవచ్చు.

రెండవ దశ : ఒక వేళ ఆ మచ్చపై ఎటువంటి స్పర్శ లేకపోతే, అపుడు అది కుష్ఠువ్యాధి అని అనుమానించి ఆ వ్యక్తిని సర్వీస్ ఆస్పత్రి/సర్వీస్ ప్రొవైడర్ దగ్గరికి అవసరమైన పరీక్షల కొరకై పంపించాలి.

# కుష్ఠు వ్యాధికి చికిత్స

బహుళ ఔషధ చికిత్స ( ) ద్వారా కుష్ఠు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు






చికిత్సకి ముందు



బహుళ ఔషద చికిత్స ()మందులు అన్ని
ప్రభుత్వ ఆసుపత్రులు/వైద్యశాలలో ఉచితంగా లభిస్తాయి.

చికిత్సకి తర్వాత

## కుష్టువ్యాధిని ఎలా నయం చేయవచ్చు?

కుష్ఠువ్యాధి ఏ దశలోనైనా బహుళ ఔశద చికిత్స **MDT** తో పూర్తిగా నయమవుతుంది.

ఈ మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు / ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు / ఏపకేంద్రాలలో ఉచితంగా లభిస్తాయి.

కుష్ఠువ్యాధి చికిత్సకు పట్టేకాల& 6-12 నెలలు

కుష్ఠువ్యాధి ఏ దశలోనైనా చికిత్స చేస్తే నయయవుతుంది.

కాని తొలిదశలో గుర్తించి చికిత్సచేస్తే అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించ్చు.

కుష్ఠువ్యాధి వలన కలిగిన అంగవైకల్యాన్ని రిఫరర్ సెంటర్లు/కొన్ని ఆసుపత్రులలో శస్త్రచికిత్స ద్వారా కొంత వరకు

రిఫర్ సెంటర్లు / **DPMR** కేంద్రాల సేవలు పూర్తిగా ఉచితం.

## కుష్టువ్యాధి - ముఖ్యవిష్కయాలు - ఆచరించవలసిన అంశాలు

కుష్ఠువ్యాధి సూక్ష్మ క్రిమి ద్వారా సోకే ఒక సాధారణ వ్యాధి.

శారీరంపై వచ్చే తెల్లని, ఎర్రని రాగిరంగులో ఉండే స్పర్శలేని మచ్చలు కుష్ఠు కావచ్చు. వారిని వెంటనే వైద్య సలహాలకై

కుష్ఠువ్యాధిని **MDT** చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు.


కుష్ఠువ్యాధిని ఏదశలోనైనా పూర్తిగా నయం చేయవచ్చు.

కాని తొలిదశలోనే గుర్తించి చికిత్స చేస్తే, అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు.

కుష్ఠువ్యాధికి చికిత్స ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా లభిస్తుంది.

కుష్ఠువ్యాధి సెకిన వారికి ప్రభుత్వం పెన్షన్‌లు, **MCR** పాదరక్షలు అందజేస్తుంది.

# MALARIA




Malaria spreads from Malaria-infected person to a healthy person ***through bite of*** Anopheles (female) ***mosquitoes***

# మలేరియా అంటే ఏమిటి?

## మలేరియా అంటే ఏమిటి? ఇది ఎలా వ్యాప్తి చేందుతుంది?

/ మలేరియా అనేది దోమకాలువలన వచ్చే వ్యాధులలో ఒకటి.

/ ఇది ఎనాఫిలాన్ అనే దోమకాటు వలన వస్తుంది.

/ మలేరియా వ్యాధి గ్రస్తుల నుండి ఆరోగ్యవ్తఉనికి ఎనాఫిలిస్ దోమకాటు ద్వారా వ్యాధి వ్యాప్తి చెందుతుంది.

/ రక్తం ఎక్కించుకోవడం, అవయవ మార్పిడిలేక రక్తంతో మలినం అయిన సూదుతు లేక సింజిలను ఒకరి కంటే ఎక్కువ మంది వాడడం మొ॥ వాటి వలన కూడా మలేరియా వ్యాపించవచ్చు.

/ మలేరియా పారసైట్‌లను రక్తం మెదడుకు (సెరిబ్రల్ మలేరియా) మరియు ఇతర ముఖ్యమైన అవయవాలకి చేరవేస్తుంది.

/ కడుపుతో / గర్బం దాల్చినపుడు గనక మ లేరియా బారిన పడితే ఈ వ్యాధి తల్లి పిండం మరియు నవజాత శిశువుపైన గణనీయమైన ప్రమాధాన్ని తెచ్చి పెడుతుంది. కడుపు/గర్భంతో ఉన్న మహిళలు మలేరియా ఇన్‌పెక్షన్‌లను తట్టుకోవడంకాకుండా కడుపులో ఉన్న బిడ్డకి కూడా ప్రతికూలంగా తయారవుతుంది.






**Diagnosis & Treatment**

# మలేరియా లక్షణాలు ఎలా ఉంటాయి?

ప్రతిరోజు లేదా దినం తప్పించి దినం జ్వరంతోపాటు ఈ క్రింద పేర్కొన్న లక్షణాలు ఏమైనా ఉంటే అది మలేరియాగా భావించవచ్చు.


- చలితో కూడిన వణుకు
- తలనొప్పి
- తలతిరగడం మరియు వాంతులు
- ఒళ్ళు నొప్పులు


# రక్త పరీక్ష మరియు చికిత్స

- ఒకవేళ మలేరియా లక్షణాలు గనక, ఈవ్యక్తి మలేరియా నిర్ధారణ పరీక్ష చేపించుకోవాలి.
- మలేరియా నిర్ధారణ పరీక్షని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చేస్తారు.
- మలేరియాకి చికిత్స కూడా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చేస్తారు.

# ముఖ్య సందేశాలు

- మలేరియా దోమకాటు వలన వ్యాప్తి చెందుతుంది.
- చలితో కూడిన జ్వరంలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలి.
- అన్ని ప్రభుత్వ వైద్య సదుపాయాలలో మలేరియా నిర్ధారణ పరీక్ష మరియు చికిత్స పూర్తిగా ఉచితం.
- మలేరియా మందులతో పూర్తిగా నయమవుతుంది.
- ఇంట్లో నీళ్ళతో ఉన్న కుండలు మరియు టబ్‌లు పూర్తిగా మూసి ఉంచాలి.
- దోమకాటు నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి దోమ తెరలు మరియు కాయిల్స్ మొ॥ ఇంట్లో వాడాలి.
- దోమలు మరియు లార్వాలను పెరగనీయకుండా నిర్మూలించడానికి సమాజం మరియు పంచాయితీలు కలిసి ఒక సమీకృత ప్రయత్నం చేయాలి.









ALBENDAZOLE
100 TABLETS
MFG : 09/2001
ALBENDAZOLE
100 TABLETS
MFG : 09/2001


ALB400









# ఫైలేరియా

## ఫైలేరియా అంటే ఏమిటి?

, దోమకాటు వలన వచ్చే మరొక వ్యాధి ఫైలేరియా . దీనిని లింఫాటిక్ ఫైలేరియాసిస్ (తదంవదయరబయవ) అంటారు. ఇది భోధవ్యాధిగా కూడా వాడుకలో ఉంది.

, ఉఖరేరియాబాంక్రాఫ్టి, బ్రూగియామలాయి లేదా బి.లియోరి అనే పారసైట్ మానవ శరీరంలోకి దోమకాటు ద్వారాప్రవేశించడం ద్వారా ఫైలేరియా వస్తుంది.

, ఈ పారసైట్ మానవ శారీరంలో లింఫాటిక్ నాళాలలో పెరిగి పెద్దదై, ఆ నాళాలు నాశనం/పాడు అవ్వడానికి, వాపుకి దారి తీస్తుంది. ఈ వ్యాధి వివిధ మానవ శరీర భాగాలకు వస్తుది.

, కాళ్ళలో, మర్మాంగాలలో వాపు, నొప్పి ఈ వ్యాధి యొక్క ఆఖరిదశ అక్షణాలు.

, ఈ వ్యాధిని తొలిదశలోనే గుర్తిస్తే మందుల ద్దారా నయమవుతుంది.

, ఆఖరిదశలో గుర్తిస్తే మాత్రం శస్త్రచికిత్స, వ్యాయామం మొ॥ పద్ధతులుఅవసరం అవుతాయి.

, పరిసరాల పరిశుభ్రత, దోమల వ్యాప్తి నిర్మూలించటం మరియు దోమతెర వాడటమే ఫైలేరియా నివారణ.

## బోధవ్యాధి ఎలా నిర్ధారించాలి?

వ్యాధి నిర్ధారణకై నిర్ధేశిత ఆసుపత్రులలో రక్తపరీక్ష చేయించుకోవాలి. ఈ వ్యాధి కారక క్రిములు రాత్రి 10 నుంచి 2 గంటల ఉత్తేజంగా ఉంటాయి. కాబట్టి సంబందిత సిబ్బంది రాత్రివేళలో రక్తనమూనాను సేకరిస్తారు.

## ఫైలేరియాసిస్ ఎలా నివారించాలి?

ప్రభుత్వం ప్రతి స్వత్సరం నవంబర్ 11వ తేదిన అల్బెండజోల్ మాత్రలను నివారణా చర్యగా పంపిణీ చేస్తుంది. అందరూ వారివారి వయస్సుకనుగణంగా వైద్యుడు సూచించిన గోసు ప్రకారం ఈ మాత్రలను వాడాలి. (గమనిక : రెండు (2) సం॥ లోపు పిల్లలు, కడుపుతో ఉన్న మహిళలు (గర్బిణీలు) మరియు దీరఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ మాత్రలు వాడరాదు. దోమ తెరలు వాడడం, కాయిల్స్ ఇతర దోమల నివారణా చర్యలు తీసుకొంటూ దోమకాటు నుండి మనల్ని మనం కాపాడుకోవాలి.


## బోధవ్యాధి వచ్చిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు

వ్యాధి సోకిన భాగాలను ప్రతిరోజూ నీటితో శుభ్రపరుచుకోవాలి. అలా కడిగిన భాగాలను పొడిబట్టతో శుభ్రంగా తుడుచుకోవాలి. డాక్టర్ సలహామేరకు ఏదూనా పూత మందు వాడాలి. డాక్టర్ సలహామేరకు రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.


# దోమల నియంత్రణ & నిర్మూలనల ధ్వారా మలేరియా & ఫైలేరియాసిస్ (బోధ) వ్యాధుల నివారణ



ఇంట్లో ఉన్న పాత్రలు తొట్టెలు అన్నీ మూసి ఉంచడం



మస్కిటో కాయిల్స్ వాడాలి



దోమతెర వాడాలి.



దోమతెర వాడాలి.దోమల లార్వాలను నిర్మూలించడానికి మీ చుట్టు ప్రక్కల కుంటలలో/ నీరు నిలిచియున్న ప్రదేశాలలో కిరోసినఖ/గ్యాస్‌నూనె చల్లాలి.



దోమల నివారణకి చెరువులలో గంబూసియా చేపపిల్లల్ని పెంచాలి.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి **DDT** మందును పిచికారి చేయాలి.

## మలేరియా ఫైలేరియాసిస్ నివారణకై, దోమల నిర్మూలనకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

### దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

, నీరు వృధా చేసి, నిల్వ ఉండేటట్లు చేయరాదు

, వాడిన నీరు మురుగునీటి కాలువలో కలిసేటట్లు ఏర్పాటు చేయాలి.

, చెత్త, చెదారం, వాడేసిన వస్తువులు/పదార్థాలను మురుగు కాల్వలలో వేసి వాటి ప్రవాహాన్ని ఆపరాదు

, క్రమం తప్పకుండా మురుగు కాల్వల్లో పూడిక తీసి, నీరు ప్రహహించేలా శ్రద్ధ వహించాలి.

, మరుగుదొడ్ల గాలి గోట్టాలకు జాలీ(మెష్)లను ఏర్పాటు చేయాలి.

, నీటి గుంతలు, గోతులు, నిరుపయోగంమైన బావులు,  మురికి గుంటలను పూడ్చాలి.

, చెరువులు, కాలువలు, మడెగుల్లో ఉండే నీటి మొక్కలను (గుర్రపు డెక్కలాంటివి) తొలగించాలి.

, వర్షాకాలంలో, ఇండ్లలోని, సన్ షేడ్‌ల మీద పడవేసిన వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.

, ఇండ్లల్లో వాడుక నీటిని కనీసం వారానికి ఒక రోజు ఖాళీచేసి ఆర నివ్వాలి,  ఢిఓ ఢలో ను పాటించాలి

, నీరు భూగర్భంలోనికి చేరేటట్లు ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలి

, దోమలు నిల్వఉండే ప్రదేశాలలో క్రిమి సంహారక మందులు క్రమం తప్పకుండా వారానికి ఒక సారి చల్లాలి.

, మంచి నీటిలో దోమ పిల్లలను తినే చేపలు (గంబూజియా, గప్పి లాంటివి) పెంచాలి.

, కిరోసిన్, వ్యర్థమైన ఇంధనాన్ని(ఆయిల్) నిల్వ ఉండే నీటిలో, మురుగు గుంటలలో వేయడం ద్వారా దోమపిల్లల పెరుగు అరికట్టవచ్చును.

### దోమ కాటునుండి రక్షణ చర్యలు:

; దోమతెరలు ఉపయోగించడం

; ఇండ్లలోనికి దోమలు రాకుండా తెరలు, మెష్‌లు అమర్చుకోవటం

; వేపాకు వంటి ఆకులు/పిడకలతో పొగ బెట్టడం. మ్యాట్‌లు, లిక్విడ్‌లు, కాయల్స్, అగరబత్తులు, స్ప్రే లాంటివి వాడటం


; పశువులను ఇతర జంతువులను ఇండ్లకు దూరంగా ఉంచడం.

; పగటి వేళల్లో ఇండ్లలోనికి మంచి గాలి, వెలుతురు వచ్చేలా అ మర్చుకోవటం

; రాత్రి పూట శరీరాన్ని పూర్తిగా కప్పిఉంచే దస్తులు ధరించడం

; శరీరంపై రాసుకునే పూతలు (క్రీము, నూనెలె మొదలైనవి) వాడటం.

# క్షయవ్యాధి










రెండు వారాలకు మించి దగ్గు. రాత్రిపూట చెమటలతో తరుచుగా జ్వరం రావడం. ఆకలి మందగించడం మరియు బరువు తగ్గడం

# క్షయవ్యాధి అంటే ఏమిటి?

## క్షయ ఒకరి నుండి మరొకరికి ఎలా సోకుతుంది?

క్షయ వ్యాధి (టిబి) మైకో బాక్టీరియా ట్యుబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి. వ్యాధిగ్రస్తుడు దగ్గినపుడు గానీ లేక తుమ్మినపుడు గానీ వ్యాధిక్రిములు తుంపర్లు రూపంలో గాలి ధ్వార ప్రయాణించి మరొకరికి సోకే అవకాశం ఉంది. మగ మరియు ఆడ తేడా లేకుండా వయస్సుతో ప్రమేయం లేకుండా తక్కువ రోగ నిరోధక శక్తి కలిగిమున్న వారందరూ ఆ వ్యాధిగ్రస్తులు దగ్గినపుడు, చీదినపుడు లేదా తుమ్మినపుడు నోటికి గుడ్డ అడ్డం పెట్టుకోవాలి.

వ్యాధిగ్రస్తులు ఇంట్లోనూ మరియు ఇతర ప్రజలు సంచరించే బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయగూడదు. కాల్చివేయగలిగిన ఒక డబ్బాలో గానీ లేక నీళ్ళతో పాటు కొట్టుకుపోయే వాష్‌బేషిన్‌లో గానీ ఉమ్మివేయాలి.

క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్న ఇళ్ళలో 5 ఏళ్ళలోపు వయస్సు ఉన్న పిల్లలకి, డాక్టర్ సలహామేరకు కీమో ప్రొఫైలాక్సిస్ (ఐసోనియాజిడ్) అనే మందును ఇవ్వాలి.

## క్షయ వ్యాధి (టిబి) లక్షణాలు :

- రెండు వారాలకు పైగా దగ్గు
- సాయంత్రం పూట చెమటలతో కూడిన జ్వరం
- ఆకలి మందగించడం మరియు బరువు తగ్గటం
- ఛాతి ప్రాంతంలో నొప్పి

## క్షయవ్యాధి వ్యాధి - రకాలు

క్షయవ్యాధి వ్యాధి రెండు రకాలు. అవి 1) పల్మనరీ టిబి 2) ఎక్స్‌ట్రా పల్మనరీ టిబి

- పల్మనరీ టిబి : ఇది శరీరంలోని ఊపిరితిత్తులకు సోకుతుంది. ఇది ఉన్న వ్యక్తి దగ్గినపుడు లేదా తుమ్మినపుడు, తుం ఇతరులకు వ్యాపిస్తుంది.
- ఎక్స్‌ట్రా పల్మనరీ టిబి : ఇది శరీరంలోని ఏ అవయవానికైనా రావచ్చు. ఉదా॥ చంకలలో, మెడదగ్గర, గర్భాశయము, ఎముకలు వెన్నెముక, కీళ్ళు, చర్మము, మొదడు మొదలగునవి. ఇది రోగి నుండి ఇతరులకు సోకదు.

ఏ రకమైన క్షయ కాని సాయంత్రం పూట జ్వరం, ఆకలి తగ్గటం, శరీరం బరువు తగ్గటం అనేవి క్షయ సామాన్య లక్షణాలు

# క్షయవ్యాధి వ్యాధి నిర్ధారణ - చికిత్స



క్షయవ్యాధి వ్యాధికి కళ్లె/గళ్ళ/తెమడ పరీక్ష (రెండుసార్లు) చేపించుకోవాలి



డిసిగ్నేటెడ్ మైక్రో స్కోపి సెంటర్‌లో కళ్లె/గళ్ళ/తెమడ పరీక్ష చేపించుకోవాలి.



చికిత్స







క్షయ వ్యాధికి **DOTS** చికిత్స ఉచితంగా ఇవ్వబడుతుంది.

## క్షయవ్యాధి వ్యాధి అంటే ఏమిటి?

- క్షయ అనేది ఒకరినుండి మరొకరికి సోకే వ్యాధి. ఇది రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవారిలో వస్తుంది.
- రెండు వారాలకు మించి దగ్గు ఉంటే, క్షయగా అనుమానించి కళ్లె పరీక్షకు పంపించాలి.
- క్షయవ్యాధిగ్రస్తులు దగ్గుతున్నపుడు/తుమ్ముతున్నపుడు గుడ్డను అడ్డుగా పెట్టుకోవాలి.క్షయవ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా చికిత్సను పూర్తికాలం తీసుకోవాలి.
- డాట్స్ చికిత్స ద్వారా టి.బి. పూర్తిగా నయమవుతుంది. ప్రతి గ్రామంలో ఖచ్చితంగా ఒక డాట్స్ ప్రొవైడర్ ఉండేలా చూడాలి.
- క్షయవ్యాధికి కళ్లె పరీక్ష మరియు చికిత్స పూర్తిగా ఉచితం. క్షయవ్యాధికి, చికిత్సతోపాటు పోషకాహారం చాలా అవసరం.
- గ్రామస్థులు / ఎస్ హెచ్ జి సభ్యులు, క్షయవ్యాధిగ్రస్తులపట్ల ఆదరణ చూపి వారికి ప్రభుత్వపథకాలు, ఎస్‌హెచ్‌జి పథకాలు అందేలా చూడాలి.
- టి.బి. వ్యాధిగ్రస్తుల పట్ల ఎట్టువంటి నింద మరియు వివక్షత చూపించరాదు.

## క్షయవ్యాధి వ్యాధిని ఎలా నిర్ధారిస్తారు?

క్షయవ్యాధి వ్యాధి సోకిందని అనుమానం వస్తే ఏ ప్రభుత్వ ఆసుపత్రికైనా వెళ్ళి కళ్ళె/గళ్ళు/తెమడ పరీక్ష చేయించుకోవాలి. కళ్ళె/గళ్ళు/తెమడను రెండు సార్లు ఇవ్వాలి. (ఒక తెమడ వెకువ జామున తీసుకున్నది. ఇంకొకటి ల్యాబ్‌లో అక్కడికక్కడే తీసుకొన్న తెమడ పరీక్షకొరకు ఇవ్వాలి) వేకువ జామున తీసుకొన్న తెమడ ల్యాబ్ టెక్నిషియన్ తీసుకొన్న డబ్బాలో భద్రపరచి తిరిగి ల్యాబ్‌లో అందజేయాలి. ఒకసారి ఆ తెమడ పరీక్ష అయిన తర్వాత లేక వ్యాధి నిర్ధారణ జరిగితే క్షయ వ్యాధి మందుల పూర్తి కొర్సు (డాట్స్) తీసుకోవాలి.

**DOTS** (డాట్స్) అంటే ఏమిటి?

డాట్స్ అనగా డూరెక్ట్‌లీ అబ్జర్వ్‌డ్ ట్రీట్‌మెంట్, షార్ట్‌కోర్స్ (**DOTS**) డాట్స్ ట్రీట్‌మెంట్ సమయంలో పేషెంట్ డాట్స్ (**DOTS** ) ప్రొవైడర్ సమక్షంలో చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. డాట్స్ (**DOTS**) మందులు రెండు రకాలుగా ఉంటాయి.

**CAT -1** : ఈ మందులు మొదటిసారి క్షయ వ్యాధి బారిన పడిన వారికిస్తారు, చికిత్సాకాలం ఆరు (6) నెలలు

**CAT -2** :ఈ మందులు క్షయ తిరగబెట్టిన వారికి/మందులు మధ్యలో ఆని వేసిన వారికి ఇస్తారు. చికిత్సాకాలం తొమ్మిది (9) నెలలు.

డాట్స్ (**DOTS** ) మందులు పూర్తిగా ఉచితం. ఈ మందులు అన్ని ప్రభుత్వ వైద్యశాలలు/ ప్రసఢ లలో అందుబాటులో ఉంటాయి. చికిత్సా కాలంలో ప్రతి రెండు నెలలకి ఒకసారి, తెమడ పరీక్ష మందుల పనితీరు ఎలా ఉందో తెలుసుకోవాడానికి చూపించుకోవాలి.

డాట్స్ చికిత్సతో క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుంది. డాట్స్ చికిత్సా కాలంలో సోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం.


**MDR క్షయ అనగానేమి?** **CAT/DOTS** మందుల పూర్తి కోర్సు తీసురోకుండా, మందులు మధ్యలోనే మానివేసి నిర్లక్ష్యం చేసినపుడు క్షయ వ్యాధి మల్టీడ్రగ్ రెసిస్టెంట్ క్షయగా మారుతుంది. అది మందులతో నయం కాదు. అందువల్ల క్షయవ్యాధి వచ్చినపుడు **DOTS** పూర్తి కోర్సు మందులు తీసుకోవడం అవసరం.

**హెచ్.ఐ.వి క్షయ కో ఇన్‌ఫెక్షన్ :** పైన చెప్పిన విధంగా, తక్కువ రోగ నిరోధక శక్తి గలవారిని క్షయ వ్యాధి ప్రభావాతం చేస్తుంది. **HIV** తో జీవిస్తున్న వారిలో (**PCHIV**) రోగనిరోధక శక్తి తక్కువ ఉంటుంది. కాబట్టి క్షయ సులభంగా దారికి వ స్తుంది. కాబట్టి **HIV** తో జీవిస్తున్న వ్యక్తులు క్రమం తప్పకుండా క్షయ వ్యాధి తెమడ పరీక్ష చేపించుకోవాలి.

### ముఖ్యమైన సందేశాలు

- క్షయ అనేది ఒకరినుండి మరొకరికి సోకే వ్యాధి ఇది తుంపర్ల ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుంది.
- ఇది రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవారిలో వస్తుంది.
- రెండు వారాలకు మించి దగ్గు ఉంటే, క్షయగా అనుమానించి కళ్ళె పరీక్షకు పంపించాలి.
- క్షయవ్యాధిగ్రస్తులు దగ్గుతున్నపుడు/ తుమ్ముతున్నపుడు గుడ్డను అడ్డుగా పెట్టుకోవాలి.
- క్షయవ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా చికిత్సను పూర్తికాలం తీసుకోవాలి.
- డాట్స్ చికిత్స ద్వారా టి.బి. పూర్తిగా నయమవుతుంది.

# హెచ్ఐవి/ఎయిడ్స్




**HIV**

H - Human

I -Immunodeficiency

V - Virus

**AIDS**

A -Acquired

I – Immuno

D - Deficiency

S - Syndrome

## HIV అంటే ఏమిటి?

HIV అనగా హ్యూమన్ ఇమ్యూనోడెఫిషియన్సీ వైరస్ ఈ వైరస్ శరీరం యొక్క రోగ నిరోదక శక్తిని దెబ్బ తీస్తుంది. మన శరీరం యొక్క రోగ నిరోదక శక్తి అనేక ప్రత్యేకతల కలయికగా ఉండి మన శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇది బయట నుండి వచ్చే సూక్ష్మ క్రిములు అనగా వైరస్‌లు, బాక్టీరియా మొ॥లగు గుర్తించి వాటిని నశింపజేస్తుంది.

హెచ్ఐవి వైరస్ ఈ రోగ నిరోదక శక్తి మీదనే దాడి చేసి దానిని నిర్వీర్యం చేస్తుంది. ముఖ్యంగా ధధ4 కణాలను నాశనం చేస్తుంది. ధధ4 కణాలు వివిధ వ్యాధులతో పోరాటంలో మన శరీరానికి తోడ్పడుతుంది.

## ఎయిడ్స్ అంటే ఏమిటి?

ఎయిడ్స్(AIDS) అనగా అక్వైర్డ్ ఇమ్యునోడెఫిషియన్సీ సిండ్రోమ్. HIV వైరస్ ఒక వ్యక్తి శరీరంలోనికి ప్రవేశించి ఆ వ్యక్తి యొక్క రోగ నిరోదక వ్యవస్థని నిర్వీర్యం చేసి తద్వార కొంత కాలం తర్వాత ఆ వ్యక్తి అనేక వ్యాధులతో భాదపడేలా చేస్తుంది. ఇలా అనేక రకాల వ్యాధుల సమూహాన్నే ఎయిడ్స్ అని అంటారు.


## హెచ్ఐవి మరియు ఎయిడ్స్ ఎలా విభిన్నమైనవి?

హెచ్ఐవి (HIV) అనేది వైరస్ పేరు ఎయిడ్స్ అనేది HIV వైరస్ వలన ఏర్పడిన పరిస్థితి. HIV నుండి AIDS గా మారడానికి 8-10 సంవత్సరాలు పడుతుంది. హెచ్ఐవి మ రియు ఎయిడ్స్ రెండూ కూడా రక్తపరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు.

# సంక్రమించే / సోకే విధానం



అరక్షిత శృంగారం



సూదులు/సిరంజీలు పంచుకోవడం



HIVతో ఉన్న తల్లి నుండి బిడ్డకి సోకడం



అరక్షిత రక్తం / HIV వైరస్ కలిగిన రక్తం ఎక్కించుకోవడం వలన

# నివారణ చర్యలు



శృంగారం సమయంలో కండోమ్ వాడడం



ఒకసారి వాడి పడవేసే / బాగా మరగబెట్టిన సూదులు/ వాడడం



గర్భిణీగా/కడుపుతో ఉన్న సమయంలో HIV పరీక్ష చేపించుకోవడం



HIV వైరస్ లేని రక్తం మాత్రమే వాడాలి.

# హెచ్.ఐ.వి.(HIV) ఎలా సోకుతుంది మరియు ఎలా నివారించాలి.

## హెచ్.ఐ.వి.(HIV) ఎలా సోకుతుంది? హెచ్.ఐ.వి. నాలుగు విధాలుగా సంక్రమిస్తుంది.

1. అరక్షిత శృంగారం
2. సరిగా శుభ్రం చేయని / మరిగించని సూదులు/ సిరంజిలు
3. HIV సోకిన తల్లి నుండి బిడ్డకి
4. HIV వైరస్ ఉన్న రక్తం ఎక్కించుకోవడం ద్వార

## హెచ్.ఐ.వి.(HIV) ఎలా సోకదు ?

- HIV సోకిన వ్యక్తితో కలిసి జీవించడం వలన
- HIV సోకిన వ్యక్తితో కలిసి ఆహారం పంచుకోవడం వలన
- దోమకాటు ద్వార
- HIV సోకిన వ్యకిని ముట్టుకోవడం లేక అతనికి షెక్‌హ్యాండ్ ఇవ్వడం వలన
- HIV సోకిన వ్యకి వాడిన బాత్‌రూమ్‌లు మరియు లెట్రిన్‌లు వాడడం వలన

## HIV / AIDS నుండి మనల్ని మలనం ఎలా కాపాడుకోవాలి.

- అపరిచిత వ్యక్తులు మరియు ఎక్కువ మందితో లైంగిక సంబంధాలు పెట్టుకోకుండా కేవలం ఒకే వ్యక్తితో లైంగికసంబంధాలు కలిగి ఉండాలి.
- సెక్స్ సమయంలో కండోమ్ వాడాలి (ఇవి ప్రభుత్వ వైద్యశాలల్లో, మందుల షాపులలో మరియు అన్ని జనరల్ షాపులలో అభిస్తుంది. కండోమ్ వాడేటపుడు దాని మీద ఉన్న ఎక్స్‌పయిరీ డేట్ చెక్ చేసుకోవాలి. కండోమ్‌ని సరియైన విధంగా మరియు క్రమం తప్పకుండా వాడాలి.)

## సిరంజీలు /సూదులుల వాడకం

- రక్తపరీక్షకి లేక చికిత్స కొరకై వెళ్ళినపుడు డిస్కో జబుల్/బాగా మరగ బెట్టిన సూదులు మరియు సిరంజీలు మాత్రమే వాడాలి.
- డ్రగ్స్ తీసుకోవడం మానివేయాలి. ముఖ్యంగా ఒకరు వాడిన సూదులు/సిరంజీలతో డ్రగ్స్ తీసుకోవద్దు.
- వాడిన సూదులు/సిరంజీలు ధ్వంసం చేయాలి.
- కడుపుతో ఉన్నపుడు/ గర్భినిగా ఉన్నపుడు HIV పరీక్ష తప్పనిసరిగా చేపించుకోవాలి.
- ఒకవేళ గర్బిణీస్త్రీకి HIV ఉందని తెలిస్తే సరియైన మందులు సమయానికి వాడడం వలన HIV ని తల్లి నుండి బిడ్డకి రాకుండా నివారించవచ్చు. నెవిరపైన్ అనే మందు
- ఒక సింగిల్ డోస్ తల్లి గర్భంతో ఉన్నపుడు తల్లికి మరియు పుట్టిన వెంటనే బిడ్డకి ఇవ్వడం వలన బిడ్డని మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో ఉచితంగా దొరుకుతాయి.


## HIV సెకిన రక్తం లేక రక్తం ఉత్పత్తులు.

- మీకు కానీ మీ కుటుంబ సభ్యులకు గానీ ఎప్పుడైనా రక్తం కావాల్సి వస్తే కేవలం లైసెన్స్ ఉన్న బ్లడ్ బ్యాంక్ నుండే రక్తం తీసుకోవాలి.
- మీరు బ్లడ్ బ్యాంక్ నుండి తీసుకున్న రక్తం HIV కొరకు పరీక్ష చేయబడిందో లేదో బ్లడ్ బ్యాంక్ వారిని అడగాలి. (మీరు తీసుకొన్న రక్తం బ్యాగుపై HIV లాంటి అంటు వ్యాధుల కొరకు ఆ రక్తం పరీక్షింపబడిందని స్టిక్కర్ ఉందా లేదా అని చూసుకోవాలి.)


I.C.T.C.
एच. आई. वी.
जाँच एवं सलाह केन्द्र




लिंक ए.आर.टी. सेन्टर
A.R.T. Centre
Room No. ...........


TB
HIV
Double Trouble
People with HIV Infection face a greater risk of also developing TB.
Don't take chances. Get tested.

## ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ మ రియు పరీక్షా కేంద్రం

జిల్లా ఆసుపత్రులు ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు మరియు వైద్య కళాశాలలలో ఉండే అన్ని ICTCలలో HIV పరీక్ష ఉచితంగా చేస్తారు. ICTCలో పరీక్షకి ముందు మరియు తర్వాత సుశిక్షుతులైన కౌన్సిలర్‌లు కౌన్సిలింగ్ ఇస్తారు.

HIV పరీక్ష యొక్క వివరాలు/పలితాలు గోప్యంగా ఉంచబడతాయి.

గర్భిణీస్త్రీలు/కడుపుతో ఉన్న మహిళలకి HIV పరీక్ష తప్పనిసరి ఇది తల్లి యొక్క HIV స్థితిని ముందుగా తెలుసుకోవడానికి ఉపయోగపడడమే కాకుండా తల్లి నుండి బిడ్డకి HIV రాకుండా నివారించడానికి దోహదపడుతుంది. (ఒకవేళ తల్లికి HIV ఉన్నదని తేలితే, ఆ తల్లిని CVH/ఆరోగ్య కార్యకర్త దగ్గరలోని PPTCT/ART సెంటర్‌కి ARV మందుల కొరకు పంపించాలి.)

## Cd4 పరీక్ష :

మీ రక్తంలో CD4 కణాల సంఖ్య శాతం ఎంత ఉందో తెలుసుకోవడానికి ఉపయోడపడే పరీక్ష CD4 పరీక్ష HIV బారినపడిన వ్యక్తులలో ఈ పరీక్ష వైరస్ వారి రోగ నిరోదక వ్యవస్థ ఎంత బాగా పని చేస్తుందో తెలుసుకోవడానికి మరియు HIV ఎంత త్వరితంగా అభివృద్ధి చెందుతుందో అంచనా వేయడానికి ఈ  లాబోరేటరీ సూచిక చాలా ఉపయోగకరంగా ఉంటుంది. Cd4 కణాలు మానవ శరీరాన్ని అనేక వ్యాధుల నుండి ఇన్‌ఫెక్షన్‌ల నుండి కాపాడే ఒక విధమైన తెల రక్తకణాలు. శరీరంలోనికి హని కలిగించే సూక్ష్మక్రిములు అనగా కొత్త వైరస్ లేక బాక్టీరియాలు ప్రవేశించినపుడు వాటిని గుర్తిచి మన శరీరం యొక్క రోగ నిరోధక వ్యవస్థను జాగ్రతం చేయడానికి సంకేతాలు పంపిస్తుంది.

## ఆంటీ రెట్రోవైరస్ థెరఫీ (ART)

ఊఔఈ మూడు విభిన్న రకాల మందుల మిశ్రమం. ఇది HIVతో జీవిస్తూ, వ్యాధులతో పోరాడే శక్తి తగ్గిపోయిన రోగనిరోధక వ్యవస్థను కలిగియున్న వారికి ఇస్తారు. ఈ సౌకర్యం ఎంపిక చేయబడిన జిల్లా ఆసుపత్రులు మరియు వైద్య కళాశాలలోనూ అందుబాటులో ఉంటుంది.

## HIVతో భాదపడుతున్న వారిలో TB వ్యాధికి గల అవకాశాలు :

క్షయ వ్యాధి అత్యంత సాధారణ అవకాశవాద వ్యాధి . HIV తో జీవించే వ్యక్తుల ఎక్కువ మరణానికి క్షయ వ్యాధే కారణం

HIVతో జీవిస్తున్న వ్యక్తులందరూ ఏదైనా డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపి సెంటర్( DMC)లో క్షయ వ్యాధి పరీక్ష చేపించుకోవాలి. అలాగే క్షయ వ్యాధితో భాదపడుతున్న వారు అందరూ త్వరితగిన వ్యాధి నిర్ధారణ మరియు చికిత్సల కొరకు సమీప ICTCలో HIV పరీక్ష చేపించుకోవాలి.


# సుఖవ్యాధులు (STI) లు & పునర్పుత్తి వ్యవస్థ సంబంధించిన వ్యాధులు.



తెల్ల బట్ట / స్రావాల విడుదల



కడుపునొప్పి / పొత్తి కడుపు నొప్పి



పురుషాంగం నుండి చీము కారడం



పురుషాంగం పైన బొబ్బలె/పుండ్లు/పొక్కులు రావడం

# సుఖవ్యాధులు మరియు పునరుత్పత్తి వ్యవస్థ సంబంధిత వ్యాధులు

సుఖవ్యాధులు (STI) లైంగిక సంబంధాల ధ్వార ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తాయి.

ఈ వ్యాధులు మాములుగా ఎటువంటి క్షణాలు చూపించవు. వైద్యపరంగా, వ్యాధులుగా మారిన తర్వాతే లక్షణాలు బయటపడుతాయి.

పునరుత్పత్తి వ్యవస్థ సంబంధిత వ్యాధులు ఫెల్లోపియన్ ట్యూబ్‌లు, అండాశయం మరియు గర్భశాయంలాంటి ఎగువ పునరుత్పత్తి మార్గంలో లేక యోని, గర్భశయ ముఖద్వారం మరియు జననాంగం మొ॥ లింటి పునరుత్పత్తి మార్గంలోగానీ రావచ్చు.

పునరుత్పత్తి వ్యవస్థ సంబంధిత వ్యాధులు నయం చేయవచ్చు. అయితే సుఖవ్యాధులకి చికిత్స తీసుకొంటేనే వీటిని నయం చేయడం వీలు అవుతుంది.

| సుఖవ్యాధి లక్షణాలు | పునరుత్పత్తి వ్యవస్థ సంబధిత వ్యాధులు లక్షణాలు |
|---|---|
| ❙ మీమూలుగా జరిగే తెలుపు/తెల్లబట్ట కంటే ఎక్కువగా తెలుపు/తెల్లబట్ట అవ్వడం | ❙ తెలుపు/తెల్ల బట్ట కావడం |
| ❙ పురుషాంగం లేదా గుద/పాయువు మార్గం నుండి స్రావాలు విడుదలఅవడం | ❙ పొత్త కడుపులో నొప్పి |
| ❙ మర్మాంగాలు లేక గుద/పాయువు ప్రాంతంలో దురద | ❙ మూత్రం పోసుకొనేటపుడు మాట యోనిలో దురద |
| ❙ మర్మాంగాలు లేక గుద/పాయువు ప్రాంతంలో పుండ్లు లేక దద్దులు/కురుపులు | ❙ యోని/మూత్ర ద్వారము నుండి చీము కారడం |
| ❙ కొన్నిసార్లు నోటిలో కూడా పుండ్లు లేక కురుపులు రావచ్చు. | ❙ యోనిలో పుండు/పుండ్లు |
| ❙ సెక్స్/కలయిక సమయంలో నొప్పి | ❙ లింప్ గ్రంథులు వాయడం |
| ❙ మూత్రంలో మంట/ఎక్కువగా సార్లు మూత్ర విసర్జనకి వెళ్ళి రావడం | ❙ యోనిలో వాపు |
| ❙ గజ్జల్లో వాపు, జ్వరం, తలనొప్పి, అనారోగ్యంగా, సుస్తీ చేసినట్లుగా అనిపించడం | |
| ❙ నెలసరి/ముట్ల సమయంలో వచ్చే నొప్పితో సంబంధం లేకుండా కటి ప్రాంతంలో వచ్చే నొప్పి | |

సుఖ వ్యాధులతో భాదపడేవారికి HIV బారిన పడడానికి పదిరెట్లు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందువలన సరియైన వందులు చికిత్సల సహకారంతో సుఖవ్యాధులను వెంటనే నయం చెయ్యాలి.

సుఖవ్యాధులకి మరియు పునరుత్పత్తి వ్యవస్థ సంబంధిత వ్యాధులకి ఉచిత నిర్ధారణ మరియు చికిత్స అందుబాటులో ఉన్నాయి.

# HIV / AIDS బారి నుండి ప్రాణాలను రక్షించడం



## హెచ్.ఐ.వి / ఎయిడ్స్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు

- హెచ్.ఐ.వి అనేది ఒక వైరస్ పేరు. ఈ వైరస్ వల్ల మన శరీరంలో ఏర్పడే పరిస్థితినే ఎయిడ్స్ అంటాము. HIV ఎయిడ్స్‌గా మారడానికి సాధారణంగా 8-10 సంవత్సరాల సమయం పడుతుంది. HIV మరియు ఎయిడ్స్‌లను రక్త పరీక్షల ద్వారా నిర్ధారించవచ్చు.
- హెచ్.ఐ.వి (HIV) వీటి ద్వార వ్యాపిస్తుంది / సంక్రమిస్తుంది. 1. అరక్షిత శృంగారం 2. సూదులు/సిరంజీలు ఒకరు వాడినవి మరొకరిరు వాడడం . 3. HIV సోకిన తల్లి నుండి బిడ్డకి 4. సరిగా పరీక్ష చేయని రక్తం ఎక్కించుకోవడం ద్వార.
- సరియైన సమయంలో HIV నిర్ధారణ మరియు మందులు ద్వార HIVని తల్లి నుండి బిడ్డకి సోకకుండా నివారించవచ్చు. నివిరపిన్ అనే మందు గర్భంతో ఉన్నపుడు తల్లికి, పుట్టిన వెంటనే బిడ్డకి ఇవ్వడం ద్వారా బిడ్డకి ఎ/భ సోకకుండా నివారించవచ్చు.ఇది అన్ని వైద్య కాళాశాలలలో జిల్లా ఆసుపత్రులు/ వైద్యశాలలు మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో ఉచితంగా లభిస్తుంది.
- సుఖవ్యాధులతో భాదపడుతున్న వారు హెచ్ఐవి బారిన పడడానికి పది రేట్లు ఎక్కువగా అవకాశాలు కలిగి ఉంటారు.
- జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మరిము వైద్య కళాశాలలలో ఉండే ఐ.సి.టి.సి లలో హెచ్ఐవి పరీక్ష ఉచితంగా చేస్తారు. ఐ.సి.టి.సి లో సుశిక్షితులైన కౌన్సిలర్‌లు పరీక్షకు ముందు మరియు తర్వాత కౌన్సిలింగ్ ఇస్తారు. హెచ్ఐవి పరీక్ష వివరాలు/ ఫలితాలు గోప్యంగా ఉంచువారు.
- ఎఆర్‌టి మందులు ఉచితం మరియు ఎంపిక చేయబడిన జిల్లా ఆసుపత్రులు మరియు వైద్య కళశాలలలో అందుబాటులో ఉంటాయి.
- ఒక వ్యక్తి హెచ్ఐవితో గాని లేదా క్షయ వ్యాధితో గాని బాధపడుతున్నట్లయితే అతనికి రెండు వ్యాధులకి సంబంధించిన నిర్ధారణ పరీక్షలు చేయాలి.
- సుఖవ్యాధులు మరియు పునరుత్పత్తి వ్యవస్థ సంబంధ వ్యాధులకి సంబంధించిన నిర్ధారణ మరియు చికిత్స అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉంటాయి. ఇది పూర్తిగా ఉచితం.

## ముఖ్యమైన సందేశాలు :

- హెచ్ఐవి ఎవరికైనా రావచ్చు.
- ఎయిడ్స్‌కి చికిత్స లేదు. హెచ్ఐవి వ్యాప్తిని నివారించడం మరియు ఆపడం ప్రతి వ్యక్తి యొక్క భాద్యత.
- హెయ్ఐవి బారిన పడే అవకాశాలు అన్నింటికి దూరంగా ఉండండి. హైరిస్క్ ప్రవర్తనని సరిదిద్దుకోండి.
- మీ పేరు మరియు గుర్తింపు బహిర్గతం చేయకుండానే మీరు హెచ్ఐవి పరీక్ష చేపించుకోవచ్చు. మీ హక్కును సద్వినియోగం చేసుకోండి.
- హెచ్ఐవి సోకిన వారు. ఆరోగ్యకరమైన జీవన శైలి అవలంబించడం మరియు ఏఆర్‌టి మందులు తీసుకోవడం ద్వారా మంచి ఫలప్రదమైన మరియు సంతోషకరమైన జీవితం గడపవచ్చు.
- శారీరక మరియు సామాజిక పరిస్థితుల వలన మహిళలు హెచ్ఐవికి గురి అవ్వడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.
- భారతదేశంలోని హెచ్ఐవి భాధితులలో 40శాతం మంది మహిళలే.